తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
04 జూన్ 2026
పేజీలు : 8



Follow :

# నేరాల నియంత్రణకు టెక్నాలజీ వినియోగంతో మంచి ఫలితాలు

- ○ పెద్దపల్లి పట్టణంలో నూతనంగా 65 సీసీ కెమెరాలు ఏర్పాట్లు
- ○ ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు
- ○ మహిళా పోలీస్ స్టేషన్ తో మహిళలపై నేరాలు తగ్గాయి
- ○ రామగుండం సి పి అంబర్ కిషోర్ ఝా



**పెద్దపల్లి,జూన్ 03(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ప్రహరీ గోడను మరియు శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలను బుధవారం రామగుండం సీపీ, అంబర్ కిషోర్ ఝా, డీసీపీ రామ్ రెడ్డి,,ఏసీపీ గజ్జీ కృష్ణ,తో కలిసి ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు.ముందుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు కి స్వాగతం పలికిన పోలీస్ అధికారులు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ దొంగతనాలు,హత్యలు ఇతరత్రా సంఘటనల్లో వెంటనే నిందితులను పట్టుకోవడంలో పోలీసులు టెక్నాలజీని బాగా వినియోగించుకుంటున్నారని అభినందించారు. ప్రజా పాలనలో శాంతి భద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా అవినీతికి తావు లేకుండా పోలీస్ అధికారులకు పోస్టింగులు ఇవ్వడం జరుగుతోందని స్పష్టం చేశారు. దీనివల్ల పోలీస్ స్టేషన్లలో అవినీతి అనేది లేకుండా పోయిందని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో అందరికీ తెలిసిందే అని ఆయన అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో పోలీసు అధికారులు, సిబ్బంది నేరాల నియంత్రణకు నిర్విరామ కృషి చేస్తున్నారని చెప్పారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నాలుగు పోలీస్ స్టేషన్లకు కొత్త భవనాలు నిర్మించనున్నట్టు చెప్పారు. అలాగే ఏసీపీ కార్యాలయానికి కూడా నూతన భవనానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు కు అభినందనలు తెలిపారు. ఒకేసారి నాలుగు పోలీస్ స్టేషన్ లు మంజూరు చేయించడంలో ఎమ్మెల్యే విశేష కృషి చేశారని అన్నారు. ఈ పోలీస్ స్టేషన్ లు ఏర్పాటు వల్ల ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందుబాటులోకి వచ్చాయని, ముఖ్యంగా మహిళల భద్రత కోసం మహిళా పోలీస్ స్టేషన్ సానుకూల ఫలితాలను ఇచ్చిందన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న పెద్దపల్లిలో ట్రాఫిక్ సమస్యలు రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు వంటి, సంఘటనలు నివారించడంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. పోలీస్ శాఖ చేపడుతున్న కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రజలకు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, సిపి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం పోలీస్ సిబ్బందికి హెల్మెట్ లు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో పోలీస్ సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్, ఎస్ ఐ లు లక్ష్మణరావు, బి మల్లేష్, కే నరేష్, పి నరేష్, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, కమిషనర్ ఆకుల వెంకటేష్, మాజీ ఎంపీపీ సందన వేణి సునీత-రాజేందర్ యాదవ్,కౌన్సిలర్లు, కొట్టే స్వరూప-సదానందం, ఇల్లెందుల రజిని-కృష్ణమూర్తి, ఈర్ల స్వరూప,మరియు కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్ లు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామసభలు, వార్డు సభల ద్వారా ప్రభుత్వ సందేశం ప్రతి ఇంటికి చేరాలి

## కలెక్టర్ కోయ శ్రీహర్ష

- ○ జూన్ 4, 6, 8, 10 తేదీల్లో నిర్వహించే గ్రామసభలు, వార్డు సభల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలి
- ○ వడదెబ్బ మరణాల ఎక్స్‌గ్రేషియా, ఎన్ఎఫ్‌బీఎస్ పథకాలపై ప్రజలకు విస్తృత ప్రచారం నిర్వహించాలి
- ○ ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి,జూన్ 03(జనంసాక్షి) :** జిల్లాలో నిర్వహించనున్న గ్రామసభలు, వార్డు సభల ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై సందేశం ప్రతి ఇంటికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. బుధవారం ఎన్టీపీసీ కాకతీయ ఫంక్షన్ హాల్‌లో లిఅదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్ )అరుణశ్రీలి తో కలిసి ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు,ఎంపీఓలు, వ్యవసాయ, పోలీసు, వైద్య, విద్యుత్, నీటిపారుదల తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గ్రామపంచాయతీలు, మున్సిపల్, పట్టణ ప్రాంతాల్లో వడదెబ్బ కారణంగా ఎవరైనా మరణిస్తే రాష్ట్ర ప్రభుత్వం రూ.4 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేస్తుందని తెలిపారు.అయితే ఎక్స్‌గ్రేషియా మంజూరుకు ఎఫ్ఐఆర్, పోస్టుమార్టం నివేదిక, మరణ ధృవీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు.ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్‌బీఎస్)ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.కుటుంబంలో మరణం సంభవించిన అర్హులైన కుటుంబాలకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందుతుందని, మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకుంటే ఎంపీడీవో లేదా తహసీల్దార్ స్థాయిలోనే మంజూరు ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం జూన్ 4, 6, 8, 10 తేదీల్లో నిర్వహించే గ్రామసభలు, వార్డు సభలను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం, సూపర్ ఎల్‌నినో ప్రభావం, తక్కువ వర్షపాతం పరిస్థితులు,ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి నిర్వహణ,విద్యుత్ రంగ అవసరాలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించాలని సూచించారు.ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించి ప్రతి ఓటు రక్షణ, కార్యక్రమ షెడ్యూల్, సమర్పించాల్సిన పత్రాలు, దరఖాస్తు విధానం వంటి అంశాలను గ్రామసభల్లో పూర్తిస్థాయిలో వివరించాలని, ప్రజల సందేహాలను అక్కడికక్కడే నివృత్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలపై అవగాహన కల్పించాలని సూచించారు. జూలై 15, జూలై 30, ఆగస్టు 15 నాటికి సాధారణ వర్షాలు నమోదు కాకపోతే ఏ పంటలు సాగు చేయాలనే అంశంపై దశలవారీ కార్యాచరణ ప్రణాళికలను రైతులకు వివరించాలని తెలిపారు.గ్రామసభలు కేవలం ప్రభుత్వ సిబ్బందితో నిర్వహించే కార్యక్రమాలుగా కాకుండా ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.సభల నిర్వహణ స్థలం,సమయం, ఉద్దేశ్యాన్ని ముందుగానే ప్రజలకు చేరవేసి భారీ స్థాయిలో ప్రజలను సమీకరించాలని సూచించారు.తక్కువ వర్షపాతం ఉన్నా ఆకస్మికంగా భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున గ్రామాల్లో బ్యాకప్ ప్రణాళికలు

మిగతా 9లో

# కరీంనగర్ జిల్లాలో 96 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి

## 236 కొనుగోలు కేంద్రాలు మూసివేత..

## 3 రోజుల్లో ముగియనున్న కొనుగోళ్ల ప్రక్రియ

## జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా..



**కరీంనగర్ బ్యూరో, జూన్ 3 (జనంసాక్షి) :** జిల్లాలోని 317 ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు అమ్మకానికి తీసుకొచ్చిన వరి ధాన్యం సేకరణ ప్రక్రియ 96% పూర్తయిందని కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాసంగికి సంబంధించి 317 కొనుగోలు కేంద్రాల్లో 3,32,098 మెట్రిక్ టన్నుల ధాన్యం అమ్మకానికి రాగా 3,18,959 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి రైతులకు రూ.628 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తవడంతో 236 కేంద్రాలను అధికారులు మూసివేశారని, ఈనెల 6వ తేదీలోగా మిగిలిన 81 కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. మొత్తంగా మరో మూడు రోజుల్లో యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ నూరు శాతం పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాల్లో, మానకొండూర్ నియోజకవర్గంలోని మానకొండూర్, శంకరపట్నం మండలాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ నూరు శాతం పూర్తి కావడంతో అన్ని కొనుగోలు కేంద్రాలను మూసి వేసినట్లు వివరించారు. చొప్పదండి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కొనుగోలు ప్రక్రియ 3 రోజుల్లో ముగియనుందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం నుండి 3,16,926 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించామని, 95% తరలింపు ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కేవలం 13,139 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉందని, ఈ ప్రక్రియ మరో మూడు రోజుల్లో పూర్తవుతుందని తెలిపారు.

# సీ.పీ.ఆర్ చేసి నిండు ప్రాణాన్ని కాపాడిన కోర్టు కానిస్టేబుల్

## కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ ని అభినందించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**సిరిసిల్ల టౌన్ జూన్ 3 (జనం సాక్షి)** జిల్లా కోర్టు ఆవరణలో ఇల్లంతకుంట మండలం కట్కూరు గ్రామానికి చెందిన వెంకటేశం కోర్టు కి హాజరు కాగా అకస్మాత్తుగా గుండె నొప్పితో కుప్పకూలాడు. అక్కడే ఉన్న కొనరావుపేట పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ సకాలంలో స్పందించి సీ.పీ.ఆర్ చేయడంతో బాధితుడు స్పృహలోకి రావడంతో పాటు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు.కానిస్టేబుల్స్ చాకచక్యంగా వ్యవహరించడంతో వెంకటేశం ప్రాణాలతో బయటపడ్డారు. సీ.పీ.ఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ లను పలువురు అభినందించారు. హార్ట్ ఎటాక్ వచ్చిన వారికి తక్షణం సాయపడేలా పోలీసులకు ఉన్నతాధికారులు ఇప్పించిన సీ.పీ.ఆర్ శిక్షణ ఓ నిండు ప్రాణం నిలబెట్టింది. కోర్టు కానిస్టేబుల్ భాస్కర్ ను జిల్లా ఎస్పీ మహేష్ బి, గీతే అభినందించారు.

# చదువులమ్మకు తోడ్పాటునందించండి!



**కోరుట్ల  జగిత్యాల జిల్లా జూన్ 02(జనం సాక్షి):** కోరుట్ల పి.యం. శ్రీ జిల్లా పరిషత్ బాలికల ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యున్నత మార్కులతో బాసరలో సీటుసాధించిన ఓ నిరుపేద విద్యార్థినికి పలువురు బాసటగా నిలవాల్సిన అవసరం ఏర్పడింది.చదువులకు పేదరికం లేదని గుర్తెరిగి దీక్షగా చదివి నిన్నటి పదోతరగతి ఫలితాల్లో 574 మార్కులు సాధించి కోరుట్ల మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచింది లక్నం భానుజ్ఞ.కోరుట్ల బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని అయిన భానుజ్ఞకు బాసరలో సీటు వచ్చింది. కానీ కడు పేదరికం ఆమెను చదువుకు దూరంచేసే పరిస్థితి ఏర్పడంతో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఊతమైంది. సుమారు 40వేల వరకు సమకూర్చి యునివర్సిటీలో జాయిన్ చేయడానికి సిద్ధమైనా ఆమొత్తం ఆమె చదువుల్ని కొనసాగించలేదు. అందుకే ఉదారత కల్గిన విద్యాభిమానులు, దాతలు స్పందించి ఆ అమ్మాయికి తోడ్పాటు నందించాలని పాఠశాల యాజమాన్యం కోరుతుంది. తల్లిదండ్రుల సంపాదన అంతంత మాత్రమే కావడంతో, ఏపూటకాపూట గడపడమే కష్టంగా ఉన్న తల్లిదండ్రులు ఈ చదులతల్లిని ఉన్నతచదువులకు దూరంచేయకముందే దాతలు స్పందించి నేరుగా ఆ అమ్మాయి అకౌంటికి విరాళాలు అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోరుతున్నారు.

# ప్రతిభకు ప్రోత్సాహం - విద్యార్థుల విజయమే సమాజ అభివృద్ధికి పునాది

## బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన 42 మంది విద్యార్థులను సన్మానించిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్





**కోరుట్ల జగిత్యాల జిల్లా 02జూన్ (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించి కోరుట్ల నియోజకవర్గ 42 మంది విద్యార్థులకు వెంకట్రావుపేటలోని శ్రీ బాంక్వెట్ హాల్‌లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ విద్యార్థులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.విద్యార్థుల విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించి వారి కృషిని కొనియాడారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, “విద్యే జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధం గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టుదల, క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు. బాసర ట్రిపుల్ ఐటీలో ప్రవేశం సాధించడం గొప్ప విజయమే కాకుండా భవిష్యత్తు ఉన్నత అవకాశాలకు నాంది. నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, పరిపాలనాధికారులు. సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషించే స్థాయికి ఎదగాలి” అని ఆకాంక్షించారు.అలాగే విద్యార్థులు సాంకేతిక విద్యను సద్వినియోగం చేసుకుని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు.విద్యార్థుల విజయాలతో కోరుట్ల నియోజకవర్గానికి మరింత మంచి పేరు రావాలని ఆకాంక్షించారు.అనంతరం ఎమ్మెల్యే సంజయ్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి భవిష్యత్ లక్ష్యాలు, ఉన్నత విద్యాభ్యాసం గురించి తెలుసుకున్నారు. విద్యార్థుల విజయాలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా పంచుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, హెడ్‌మాస్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు...

# ప్రి ప్రైమరీ తరగతుల భోధనకు ఇన్స్ట్రక్టర్(టీచర్), ఆయాల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం



| S. No. | Particulars | Details of the Applicant |
|---|---|---|
| 1 | Full Name (in BLOCK letters) | |
| 2 | Father's / Husband's Name | |
| 3 | Date of Birth & Age | |
| 4 | Gender | |
| 5 | Educational Qualification | |
| 6 | Marks Secured | |
| 7 | Professional Qualification (if any, for Instructor) | |
| 8 | Relevant Experience if any | |
| 9 | Residential Address | |
| 10 | Habitation / Locality | |
| 11 | Contact Number | |
| 12 | Email ID (if any) | |
| 13 | Community Category (SC/ST/BC/OC) | |
| 14 | Age Proof enclosed (Yes/No) | |
| 15 | Educational Certificates enclosed (Yes/No) | |
| 16 | Local Residence Proof enclosed (Yes/No) | |

Declaration:

Date: ..........

Place: ..........

Signature of the Applicant



**కోరుట్ల జగిత్యాల జిల్లా జూన్ఈ 01జూన్ (జనం సాక్షి):** రోజు కోరుట్ల పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రకాశం వీధి నందు ఇన్స్ట్రక్టర్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గడి, నాగులపేట,పైడిమడుగు,మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల ధర్మారం నందు ఇన్స్ట్రక్టర్ మరియు ఆయా ల నియమకానికై దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు మండల విద్యాధికారి గంగుల నరేశం తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దరఖాస్తుల స్వీకరణ జూన్ 3 వ తారీఖు నుండి 6 వ తారీఖు వరకు ఉంటుందని ఇన్స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్ లేదా తత్సమాన అర్హత ప్రీ ప్రైమరీ ట్రైనింగ్ సర్టిఫికెట్ ఉన్న వారికి మరియు స్థానికులకు ప్రాధాన్యత ఆయా పోస్టు నకు 7 వతరగతి పాస్ మరియు స్థానికులకు ప్రాధాన్యత ఉంటుందని అభ్యర్థులు ఆటేస్టెడ్ పత్రాలతో మరియు ఒరిజినల్ సర్టిఫికెట్లతో మండల వనరుల కేంద్రం(మండల విద్యాధి కార్యాలయం) బి.సి కాలనీ నందు అప్లై చేసుకోవాలని మండల విద్యాధికారి శ్రీ గంగుల నరేశం గారు కోరారు. ఇన్స్ట్రక్టర్ కు గౌరవ వేతనం 8000 రూపాయలు, ఆయాకు గౌరవ వేతనం 6000 రూపాయలు ఉంటుంది.-- మండల విద్యాధికారి కోరుట్ల.

# శాంతిభద్రతల పరిరక్షణలో బ్లూకోర్టు కీలకం..

**• డయల్-100 కాల్స్‌కు తక్షణమే స్పందించాలి. • అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్.**



**గోదావరిఖని, జనంసాక్షి :**డయల్-100 ద్వారా వచ్చే ఫిర్యాదులపై అధికారులు,సిబ్బంది వేగంగా స్పందించాలని,నేరాల నియంత్రణలో బ్లూ కోల్ట్స్,పెట్రోకార్ల సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని రామగుండం అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్ అన్నారు.బుధవారం రామగుండం హెడ్‌క్వార్టర్స్‌లో కమిషనరేట్ పరిధిలోని ఎస్‌హెచ్ఓలు,బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ల సిబ్బందితో సమావేశం నిర్వహించారు.బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ల సిబ్బంది ప్రస్తుతం నిర్వహిస్తున్న విధుల తీరుతెన్నులపై అధికారులు వివరించారు.అలాగే ఫిర్యాదుదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ డయల్-100 కాల్స్‌కు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందిస్తూ, నేరస్తుల్లో భయాన్ని కలిగించేలా బ్లూ కోల్ట్స్ సిబ్బంది కృషి చేయాలని పేర్కొన్నారు.తమ పరిధిలోని ప్రాంతాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.బ్లూ కోల్ట్స్ సిబ్బంది సమయపాలన పాటిస్తూ,ఫిర్యాదులు అందిన వెంటనే నిర్దేశిత సమయంలో గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో డయల్-100 కాల్స్‌పై స్పందించాలని ఆదేశించారు.బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ల సిబ్బంది కేవలం పెట్రోలింగ్ విధులకే పరిమితం కాకుండా, పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతలకు సంబంధించిన ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సూచించారు.అలాగే కేడీలు,రౌడీ షీటర్లను నిరంతరం తనిఖీ చేయాలని, కొన్ని సందర్భాల్లో సమయస్ఫూర్తితో విధులు నిర్వహించాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు.ప్రజలతో మర్యాదపూర్వకంగా, సున్నితంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బ్లూ కోల్ట్స్,పెట్రో కార్ల వర్టికల్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్,సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్,బాబురావు, బ్లూకోల్ట్స్,పెట్రో కార్ల సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డుల సందర్శన



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిది జూలై 3 (జనంసాక్షి)** వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు స్టడీ టూర్ లో భాగంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ఆధ్వర్యంలో పాలకవర్గ సభ్యులు బయలుదేరారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు మాట్లాడుతూ మిగతా ప్రాంతాల్లో ఉన్నటువంటి మార్కెట్ యార్డులను,ఆయా ప్రాంతాల్లో పండించే పంటలను సందర్శించడానికి వెళ్లడం జరిగుతుందన్నారు. అయన వెంట వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్లు కత్తి కనకయ్య, ఖమ్మం గణేష్,పాలకుర్తి పరశురాం,చెరుకు శంకర్, మానుపాటి పరుశురాం, వేములవాడ, అర్బన్, రూరల్ మండలాల నుండి రైతులను కూడా ఈ స్టడీ టూర్ సందర్శనకు వెళ్లారు.

# డిపెండెంట్లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలి




**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి కార్మికుల డిపెండెంట్లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ - ఏఐటీయూసీ, ఆర్జీ-1 బ్రాంచి ఆధ్వర్యంలో బుధవారం ఆర్జీ-1 జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఆధ్వర్యంలో నాయకులు ఎస్.ఓ.టు జీఎంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, సింగరేణిలో కారుణ్య నియామకాల్లో అనర్హులుగా ప్రకటించిన కార్మికులకు చెందిన 400 మందికి పైగా డిపెండెంట్లు ఇప్పటికీ ఉద్యోగ నియామక పత్రాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. గత రెండేళ్లుగా ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వని కారణంగా వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. “డిపెండెంట్లకు ఉద్యోగ నియామకాలు కల్పించడంలో సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర జాప్యం చేయడం సరైంది కాదని ఆయన మండిపడ్డారు. డిపెండెంట్లకు తక్షణమే నియామక పత్రాలు ఇవ్వాలని, లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మరింత తీవ్రమైన ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అని ఆయన హెచ్చరించారు. ఈ ధర్నాలో ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, ఏఐటీయూసీ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఏ.గౌస్, నాయకులు తో పాటు పలువురు నాయకులు బోగ సతీష్ బాబు, గండి ప్రసాద్, సిర్ర మల్లికార్జున్, చంద తిరుపతి, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, అజీం, బలుసు రవి, తాళ్ళపెల్లి శ్రీనివాస్, నంది నరేశ్, రవిందర్, విజయ్ కుమార్, రమేశ్ గౌడ్, పర్లపెల్లి రామస్వామి, చేరాలు, గంగారపు చంద్రయ్య, రాజేశ్వర్ రావు, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్, మహిళా డిపెండెంట్లు జ్యోతి, కళ్యాణి, స్వర్ణ, ఆర్జీ వన్ లో 46 మంది డిపెండెంట్ లకు గాను 30 మంది పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగులకు సన్మానం




**మల్లాపూర్,జూన్03(జనంసాక్షి)** మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న సిబ్బందికి బీసీ సంఘాల మండల అధ్యక్షులు ఎన్నుగందుల రమేష్ బుధవారం రోజున ఘన సన్మాన కార్యక్రమం చేశారు. నిరుపేదలకు సేవలు చేస్తున్న ఉత్తమ ఉద్యోగులుగా జిల్లాలో డాక్టర్ వాహిని రావు, నర్సింగ్ ఆఫీసర్ ఎల్ సుమలత టీ మధులత, ల్యాబ్ టెక్నీషియన్ ఉమాదేవి, ఫార్మసిస్ట్ మహేశ్వరి, సూపర్వైజర్ శ్రీనివాస్లకు సన్మానం చేసి. అధ్యక్షులు మాట్లాడుతూ నిరుపేదలకు అందుబాటులో ఉంటూ మరిన్ని సేవలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎలగందుల రమేష్, ఉప సర్పంచ్ సోమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీకి 7 సెలెక్ట్ కి చొక్కల రవితేజ
# సన్మానించిన సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ



**గన్నేరువరం, జూన్ 03 (జనంసాక్షి):** గన్నేరువరం మండలం గునుకుల కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామానికి చెందిన చొక్కల రవితేజ ఆర్మీకి 7 సెలెక్ట్ అయిన సందర్భంగా గౌరవ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, ఉప సర్పంచ్ న్యాలపట్ల రమేష్, పాలకవర్గ సభ్యులు లక్ష్మయ్య, శ్రీనివాస్, బూట్ల సంపత్, ఫీల్డ్ అసిస్టెంట్ అనుమండ్ల యాదగిరి, మహేష్, ముల్కల అంజయ్య, కొంకటి గణేష్ కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువతో సన్మానం చేయడం జరిగింది, అజయ్ వర్మ మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం పోరాటం చేయడానికి మన గునుకుల కొండాపూర్ గ్రామం నుండి సెలెక్ట్ అయినందుకు వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. యువకులు చాలామంది ఆర్మీ పట్ల శ్రద్ధ చూపి ఆర్మీలో జాయిన్ అయ్యేవిధంగా కష్టపడి ముందుకు వెళ్లాలని యువత ముందుగా మందు సిగరెట్లకు దూరమై దేశ రక్షణ కోసం ఆర్మీలో చేరితే భారతదేశం ఇంకా ముందుకు వెళుతుందని ఇవాళ నరేంద్ర మోడీ ఆర్మీలో అగ్ని పంత్ అనే ఉద్యోగాన్ని రూపకల్పన చేసినటువంటి మన ప్రధానమంత్రి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# స్వచ్ఛ గ్రామం -సురక్షిత జలవాయు కార్యక్రమం




**మల్లాపూర్, జూన్ 03(జనం సాక్షి)** మండలంలోని సాతారం పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో స్వచ్ఛ గ్రామం -సురక్షిత జలవాయు కార్యక్రమం లో భాగం గా అంబేద్కర్ చౌరస్తా వద్ద నుండి పాత గ్రామపంచాయతీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో కిరాణా షాప్ లలో ప్లాస్టిక్ నిషేధించి ప్లాస్టిక్ అమ్మ వద్దని పారిశుద్ధ్యం మరియు కాలుష్య రహిత వాతావరణాన్ని పెంపొందించడం ద్వారా ప్రజారోగ్యాన్ని పరిరక్షించడమే "స్వచ్ఛ గ్రామం – సురక్షిత జలవాయు" ముఖ్య ఉద్దేశ్యం. సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛమైన తాగునీటి లభ్యత మరియు పర్యావరణ పరిరక్షణ ఈ కార్యక్రమాలకు మూలస్తంభాలు అని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్, కారోబార్ కోడి పెల్లి సురేష్ కిరాణం వారు పాల్గొన్నారు

## మండల కమిటీని జిల్లా అధ్యక్షునికి అందజేస్తున్న
# గన్నేరువరం బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్



**గన్నేరువరం, జూన్ 03 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం సూచన మేరకు రాష్ట్ర నాయకత్వం మార్గదర్శనంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గన్నేరువరం మండల కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సేవ, సమర్పణ, దేశభక్తి ఇవే భారతీయ జనతా పార్టీకి శ్రీరామరక్ష అని దేశ సేవయే పరమావధిగా, పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆశయాలను ప్రతి గడపకి తీసుకెళ్లే విధంగా నూతన కమిటీ పని చేయాలని కోరడం జరిగింది అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసే కార్యకర్తలకు ఎల్లప్పుడూ పార్టీలో సముచిత స్థానం ఉంటుంది. భారతీయ జనతా పార్టీ కోసం పార్టీ సిద్ధాంతం కోసం కష్టపడి పని చేయాలని అన్నారు. నూతన కార్యవర్గము నూతన ఉత్సాహంతో, అందరూ కలిసికట్టుగా పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, గన్నేరువరం మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి.జిల్లా నాయకులు పాల్గొన్నారు.మండల ఉపాధ్యక్షులు గా సామ రాజిరెడ్డి, గాలిపెల్లి శంకర్,పంబాల రాజశేఖర్, కంతాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు గాజోమ్మడి సురేందర్ రెడ్డి,పుల్లెల రాము,సెక్రెటరీగా సిహెచ్ చంద్రయ్య, బూట్ల సంపత్,బద్దం శివారెడ్డి,గుండ భారతమ్మ, కోశాధికారిగా బద్దం అనంతరెడ్డి,కార్యవర్గ సభ్యులుగా కర్ర అనూష రెడ్డి, కన్నం మనోజ్,గడ్డం రమణారెడ్డి,గుంటుక లక్ష్మీపతి,నందికొండ సురేందర్ రెడ్డి,జిల ఎల్లయ్య, చిగురు సంజీవ్, దాన బోయిన రాజకుమార్, నందికొండ స్వామి రెడ్డి,దాసరి కరుణాకర్, కంతాల మధుకర్ రెడ్డి,గీకురు అంజయ్య,బోయిన్ రవి,సింగిరెడ్డి లచ్చిరెడ్డి,గుండ్రెడ్డి మల్లారెడ్డి,బేకు రాజేశ్వరి,రంగనవేణి కుమార్,జాలి శ్రీనివాస్ రెడ్డి,బుర్ర సత్యనారాయణ,మునిగంటి లింగయ్య, కొంకటి అనిల్,మద్దూరు మహేష్,బూట్ల సంపత్, అనుమాస్ మంజుల,బోయిండి జ్యోతి,హెచ్ సంపత్ రెడ్డి,పి.స్వప్న, టీ.శారద, ఏ.పద్మ,బి.లక్ష్మి లను ఎన్నుకున్నారు.

# పాలక వర్గం ఆధ్వర్యంలో స్వచ్ఛ గ్రామం -సురక్షిత జలవాయు కార్యక్రమం



**మల్లాపూర్, జూన్ 03(జనం సాక్షి )** మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో స్వచ్ఛ గ్రామం –సురక్షిత జలవాయు కార్యక్రమం లో భాగం గా భరత మాత కూడలి నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మరియు కాలుష్య రహిత వాతావరణాన్ని పెంపొందించడం ద్వారా ప్రజారోగ్యాన్ని పరిరక్షించడమే "స్వచ్ఛ గ్రామం – సురక్షిత జలవాయు" ముఖ్య ఉద్దేశ్యం. సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ, స్వచ్ఛమైన తాగునీటి లభ్యత మరియు పర్యావరణ పరిరక్షణ ఈ కార్యక్రమాలకు మూలస్తంభాలు అని అన్నారు.ప్లాస్టిక్ వాడకం నిషేధం గురించి కిరాణా దుకాణాదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి,వార్డు సభ్యులు ముష్కరి రమేష్,కొంపెల్లి రాకేష్,ముత్యాల గంగారాజం,అల్లె చంద్రయ్య,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాలికల జూనియర్ కళాశాలలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం



**నిజామాబాద్ అర్బన్ జూన్ 03: జనం సాక్షి** రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కళాశాలలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం ప్రారంభిస్తున్న సందర్భంగా నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఈ నెల 12వ తేదీన ప్రారంభిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ ప్రకటించారు. నిజామాబాద్ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం ఉదయం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీ బుద్ధిరాజు అధ్యక్షతన కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా వందలాది పేద, బడుగు, బలహీన, మైనారిటీ విద్యార్థినులకు ప్రయోజనం కలుగుతుందని అన్నారు. జిల్లాలోనే అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించిన బాలికల కళాశాల, ఈ సంవత్సరం మరింత ఉత్సాహంతో అందరు కలసి కట్టుగా పనిచేస్తూ అడ్మిషన్ లు పెంచడంతో పాటు, విద్యార్థులకు వెంటనే తరగతులు ప్రారంభించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ తిరుమలపూడి రవికుమార్ ఆదేశించారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించి, విద్యార్థిని లకు మంచి భవిష్యత్ ను అందించాలని అన్నారు. జిల్లాలోనే అత్యధికశాతం ఉత్తీర్ణత సాధించడం, ఈ సంవత్సరం ఇప్పటికే అత్యధిక అడ్మిషన్లను చేయడం పట్ల ఆయన ప్రిన్సిపాల్ ను, అధ్యాపక బృందం ను అభినందించారు.అలాగే నిజామాబాద్ బాలుర(ఖిల్లా) ప్రభుత్వ జూనియర్ కళాశాలను కూడా జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆకస్మిక తనిఖీ చేశారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌ను పరామర్శించిన చల్మెడ



**రుద్రంగి జూన్ 3 (జనం సాక్షి)** రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్పన్ చెలుకల తిరుపతి తల్లి బుచ్చవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు.వారి వెంట మాజీ ఎంపీపీ గంగం స్వరూప మహేష్,మంచే రాజేశం,దయ్యాల కమలాకర్,దయ్యాల నారాయణ,పెద్దులు,కంటే రెడ్డి, ఉప్పులుటి గణేష్,చెప్యాల గణేష్,నరసయ్య, నాగులపల్లి రవి,మణిదీప్,తిరుపతి,గంగం రాజిరెడ్డి, నారాయణ,లక్ష్మణ్,సత్తయ్య,గంగాధర్ తదితరులు ఉన్నారు.

# ఆఖరి మజిలికి ముక్తిఆశ్రమ్..!

**- పేదోడికి అండగా పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్**

**- కడసారి చూపు నుంచి కర్మకాండ వరకు ముక్తీఆశ్రమ్‌లోనే**

**- బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శ**

**మంథని, ( జనంసాక్షి ) :**

అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహిం చేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుండడం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలుఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు మంథని పట్టణానికి చెందిన మందులపల్లి సరోజన ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో సరోజన మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమం చేసుకుంటున్నారు. బుధవారం సరోజన కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మిలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తీ ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.





# ఇందుర్తిలో ప్రోటోకాల్ రగడ..

**కార్యదర్శి అత్యుత్సాహంపై చర్యలు తీసుకోవాలని ఉపసర్పంచ్,వార్డు సభ్యుల ఫిర్యాదు**

**చిగురుమామిడి జూన్ 03 (జనంసాక్షి):**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామపంచాయతీ కార్యాలయం లో నిర్వహించిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రోటోకాల్ రగడ ఫిర్యాదుల వరకు వెళ్ళింది.గ్రామపంచాయతీ కార్యదర్శి కావాలనే ప్రోటోకాల్ ఉల్లంఘించారని ఆరోపిస్తూ ఉపసర్పంచ్ చింతపుల అనిల్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు బుధవారం ఎంపీడీవో కలికోట రామ్మోహన్ చారికి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్,వార్డు సభ్యులు మాట్లాడుతూ ఉదయం 8:30గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానం ఇవ్వగా,తాము ఉదయం 8:13గంటలకే గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకున్నామని తెలిపారు.అయితే తాము పూర్తిగా హాజరుకాకముందే గ్రామ కార్యదర్శి అత్యుత్సాహంతో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.నిర్దేశిత సమయానికి ముందే కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రభుత్వ ప్రోటోకాల్‌ను ఉల్లంఘిస్తూ తమను అవమానపరిచారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.బాధ్యులపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కోరారు.ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్తామని ఉపసర్పంచ్ చింతపుల అనిల్,వార్డు సభ్యులు 5వ వార్డు సభ్యుడు నడిగొట్టు కిరణ్, 9వ వార్డు సభ్యుడు అందె తిరుపతి,12వ వార్డు సభ్యుడు కమటం అనిల్ తెలిపారు.గ్రామపంచాయతీ వ్యవహారాల్లో గ్రామపంచాయతీ కార్యదర్శులు నిబంధనలు,ప్రోటోకాల్ తప్పకుండా పాటించేలా అధికారులు ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు.



# ఎస్సై జ్యోతిని సన్మానించిన ముస్తాబాద్ పాలకవర్గం

ముస్తాబాద్ జూన్ 03 (జనం సాక్షి)

ముస్తాబాద్ మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై జి జ్యోతి పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఉపసర్పంచ్ తాళ్ల విజయ్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గం వార్డు సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించి మెమొంటో అందించారు.



# బదిలీ పై వెళ్తున్న ఏరియా ఇంజనీర్ల లకు ఆత్మీయ సన్మానం

**రామగిరి జనం సాక్షి :**

రామగుండం-3 ఏరియాలో ఏరియా ఇంజినీర్ గా విధులు నిర్వహిస్తూ ఎస్టీపిపి పవర్ ప్లాంట్ బదిలీ పై వెళ్తున్న వి.వి.సుధాకర్ రెడ్డి, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంజినీర్ గా విధులు నిర్వహిస్తూ కార్పొరేట్ భూగర్భ గనుల విభాగానికి బదిలీపై వెళ్తున్న కె. యాదయ్య లను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు బుధవారం జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్వోటుజియంలు బి.వి.సత్య నారాయణ, బండి సత్య నారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జె.రాజశేఖర్, ప్రవీణ్ వి పాంటింగ్, కె. జనార్దన్, విభాగాధిపతులు కాశీ విశ్వేశ్వర రావు, రాజేంద్ర కుమార్, బి.టి.మురళీ కృష్ణ, రాజారెడ్డి, రాజేశ్వరి, రవి చరణ్, సునీల్ ప్రసాద్, తో పాటు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# కిరాణా పాన్ షాపుల్లో స్నిపర్ డాగ్ తో తనిఖీలు

**మల్యాల జూన్ 3 (జనం సాక్షి)**

మండల కేంద్రంలోని కిరాణా మరియు పాన్ షాపుల్లో బుధవారం పోలీసులు స్నిపర్ డాగ్ సాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాల విక్రయాలను,అక్రమ రవాణాను, అరికట్టేందుకు పై అధికారుల ఆదేశాలతో తనిఖీలు నిర్వహిస్తున్నట్టు అక్రమంగా గంజాయి, గుట్కాలేదా ఇతర మత్తు పదార్థాలు దాచి ఉంచితే వాటిని ఈ జాగిలాలు సులభంగా పసిగడతాయని తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ప్రభుత్వ విప్



**రుద్రంగి జూన్ 3 (జనం సాక్షి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి, చేలకల గంగాధర్, మోర్తాడ్ తాసిల్దార్ చేలకల కృష్ణ మాతృ మూర్తి చేలకల బుచ్చవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగావారి కుటుంబ సభ్యులను బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. వీరి వెంట స్థానిక సర్పంచ్ గండి నారాయణ, మండల అధ్యక్షుడు ఎర్రం గంగా నరసయ్య, మాజీ జెడ్పిటిసి గట్ల మినయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తర్రే లింగం, శీలం మినయ్య, కేస్ రెడ్డి నర్సారెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభం: ఎంఈవో

పెద్ద కొడప్గల్ జూన్ 03 (జనంసాక్షి):

పెద్ద కొడప్గల్ మండలంలో రెండు ప్రాథమిక పాఠశాలలలో ప్రీ ప్రైమరీ తరగతులకు అనుమతులు వచ్చినట్లు ఎంఈఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచి పెద్దకొడప్గల్, కాస్లాబాద్ ప్రాథమిక పాఠశాలలలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. నాలుగు సంవత్సరాలు నిండిన విద్యార్థిని, విద్యార్థులు అడ్మిషన్ పొందవచ్చు అని తెలిపారు. ప్రీ ప్రైమరీ విద్యార్థుల కోసం ప్రత్యేకత గది, ఆట వస్తువులు, బొమ్మలు, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

# తల్లిదండ్రుల కలలకు సాకారం చేకూర్చాలే..

**- పట్టుదలతో కష్టపడితేనే లక్ష్యం సాధించగలం**

**- ఉన్నతంగా ఎదిగి మంచి పేరు తీసుకురావాలి**

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

**మంథని, ( జనంసాక్షి ) :**

తమ పిల్లల భవిష్యత్ కోసం ఎంతో కష్టపడి చదవించే తల్లిదండ్రుల కలలకు సాకారం చేకూర్చాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఇటీవల విడులైన ఇంటర్, ఐఐటీ ఎంట్రన్స్ పరీక్షలో జాతీయ స్థాయి ర్యాంకు, జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో పాటు రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారుపతకం సాధించిన విద్యార్థిలకు బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పుట్ట శైలజ దంపతులు శాలువాలతో సన్మానించి స్వీట్లు అందజేసి అభినందించారు. ఐఐటీ ఎంట్రన్స్ పరీక్షలో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించిన రామగిరి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంకేషి రవీందర్ కుమారుడు శంకేషి అఖిల్ 3868 ర్యాంకు రాగా ఓబీసీ కోటాలో809 ర్యాంకు సాధించారు. అలాగే మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న పెండ్యాల శ్రీనిధి ఇంటర్‌లో 1000 కు 974 మార్కులు, ఎంసెట్ 15 వేల ర్యాంక్, గుజరాత్ రాష్ట్రంలో గాంధీ నగరంలో రాష్ట్రీయ రక్ష యూనివర్సిటీలో రాష్ట్ర ప్రతి. ద్రౌపతి ముర్మూ చేతుల మీదుగా ఇంటర్నేషనల్ లీగల్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ బిఏ ఆనర్స్ లో బంగారి పతకం అందుకున్న రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన గద్దల శంకర్- స్వరూప దంపతులు కుమార్తె శ్రీ లక్ష్మి ప్రసన్న, జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో మహాముత్తారం మండలం దొబ్బలపహాడ్ గ్రామానికి చెందిన హట్కర్ రేశ్వంత్ నాయక్



537వ ర్యాంక్, మహాముత్తారంకు చెందిన బానోత్ శశాంక్ 630ర్యాంక్ సాధించి ప్రతిభ చాటగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టుదలతో కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యం సాధించుకోగలమని చెప్పారు. తల్లిదండ్రులు అనేక కష్టాలు ఎదుర్కొంటూ మనల్ని చదివిస్తారని అలాంటి తల్లిదండ్రుల ఆశలను నిరాశ చేయవద్దన్నారు. మంచిగా చదువుకుని ఉన్నతంగా ఎదిగి మన ప్రాంతానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.

# చదువుతోనే సమాజంలో గుర్తింపు

**ఉత్తమ ఫలితాలు సాధించిన పదవ తరగతి విద్యార్థులకు సన్మానం**

**తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్**



**గన్నేరువరం, జూన్ 03 (జనంసాక్షి):** చదువుతో సమాజంలో గుర్తింపు వస్తుందని విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. గన్నేరువరం మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామానికి చెందిన పదవ తరగతిలో 500 పైన మార్కులు సాధించిన పదిమంది విద్యార్థులను సన్మానించారు. చొక్కల్ల వర్షిణి 572,హన్మండ్ల అక్షిత్ 563, లింగంపల్లి లలితాక్షరి 547,బొమ్మ దేని తిరుమలేష్ 534,లింగంపల్లి అక్షిత లహరి 527,గుండమని 515, నేలపట్ల త్రివేణి 512, వడ్లకొండ నిఖిల్ 503, సుధగోని వివేక్ 502 లు, లింగంపల్లి అభిలాష్ 500 లు, 500 మార్కుల పై చిలుకు సాధించారు. అనంతరం హన్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమని అన్నారు. గ్రామానికి చెందిన చొక్కల్ల వర్షిని ఐఐటి బాసరలో సీటు సాధించడం సంతోషకర మని అన్నారు. ఇలాంటి సన్మానాలు విద్యార్థులకు ఉన్నత చదువులకు ప్రోత్సాలంగా ఉంటాయని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు గ్రామానికి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. సన్మానం పొందిన పదిమంది విద్యార్థులు వాగ్దేవి విద్యా మందిర్ పూర్వ విద్యార్థులు కావడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, వాగ్దేవి విద్యామందిర్ కరస్పాండెంట్ బూట్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సుదగోని మల్లేశం గౌడ్, ఉప సర్పంచ్ న్యాలపట్ల రాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు న్యాలపట్ల సత్తయ్య గౌడ్, గణిత ఉపాధ్యాయుడు న్యాలపట్ల శంకర్ గౌడ్, నెహ్రూ యూత్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు సుదగోని లక్ష్మణ్ గౌడ్, రజక సంఘం అధ్యక్షుడు లింగంపల్లి అనిల్, లింగంపల్లి లక్ష్మయ్య, చొక్కాల్ల సంపత్, న్యాలపట్ల రాజు, కొంకణి గణేష్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# కొమిరెడ్డి రాములు సేవలు మరువలేనివి..

**○ఏడాదిలోపు రాములు, జ్యోతక్క విగ్రహాలు ఏర్పాటు చేస్తాం..**

**○కొమిరెడ్డి రాములు జయంతి వేడుకల్లో మంత్రి అడ్లూరి..**



**మెట్‌పల్లి జగిత్యాల జిల్లా జనంసాక్షి :** న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంత ప్రజలకు రాములు అందించిన సేవలు మరువలేని అని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు జయంతి వేడుకలు బుధవారం మెట్‌పల్లి లో నిర్వహించగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరాస్థాయిగా నిలిచిపోయే విధంగా కొమిరెడ్డి రాములు, జ్యోతక్క విగ్రహాల ఏర్పాటుకు ప్రభుత్వం తరఫున ఏర్పాటుకు సహకరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. రాములు కుటుంబ సభ్యులు సూచించిన చోట వచ్చే జయంతి లోపు విగ్రహాల ఏర్పాటు ప్రభుత్వ పరంగా చేస్తామని మంత్రి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తో పాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ నర్సింగరావు పర్యవేక్షణ లో విగ్రహ ఏర్పాట్ల పనులు చేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. వచ్చే జయంతి లోపు విగ్రహాల ఏర్పాటు ప్రక్రియ పూర్తి కావాలని మంత్రి అడ్లూరి అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజమ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందయ్యతో పాటు కోరుట్ల నియోజకవర్గం లోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ తలారి చిన్న ప్రేమయ్యకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీ పదవి



**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 03 (జనంసాక్షి)** కామారెడ్డి నియోజకవర్గంలోని బీబీపేట్ మండలం తుజాల్పూర్ గ్రామానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డా. తలారి చిన్న ప్రేమయ్య ని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమించింది. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ... డా. తలారి చిన్న ప్రేమయ్య విద్యారంగంలో విశేష సేవలు అందించడంతో పాటు సామాజిక చైతన్యం, దళితుల అభ్యున్నతి, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన అనుభవం, సేవా దృక్పథం కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుస్తాయని, ఎస్సీ సెల్ బలోపేతానికి ఆయన సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.డా. తలారి చిన్న ప్రేమయ్య మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, ముఖ్యంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని డా. తలారి చిన్న ప్రేమయ్య గారికి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన సేవలు దోహదపడాలని ఆకాంక్షించారు.

## బీసీ వెల్ఫేర్ అధికారిగా నర్సయ్య

**కామారెడ్డి ప్రతినిధి, జూన్ 3 (జనంసాక్షి)** కామారెడ్డి జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిగా నర్సయ్య బాద్యతలు స్వీకరించారు. బుధవారం బాధ్యతలు స్వీకరించిన పి. నర్సయ్య జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క అందించారు..



# డీఈవోకు కలెక్టర్ సన్మానం

కామారెడ్డి ప్రతినిధి, జూన్ 3 (జనంసాక్షి)
బదిలీ పై వెళుతున్న విద్యా శాఖ అధికారి రాజును బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ డీఈవో రాజును శాలువాతో సన్మానించారు. విద్యా శాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.





# నూతన డీఈవోగా మల్లికార్జున్

కామారెడ్డి ప్రతినిధి, జూన్ 3 (జనంసాక్షి)
కామారెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మల్లిఖార్జున్ బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్క అందజేశారు.

# ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది..

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జియం కాలనీ లోని గ్రౌండ్ లో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సంస్కృతిక కార్యక్రమాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనేది కోట్లాది మంది ప్రజల ఆకాంక్షలు, త్యాగాలు మరియు ఉద్యమ ఫలితమని అన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమర వీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటుతో రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం



నిలబడి, అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడిందని తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సింగరేణి అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, యువకులు, మహిళలు మరియు పెద్ద



సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి..

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ నాయకులతో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అధ్యక్షతన బుధవారం ఉదయం గోదావరిఖని గాంధీనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొలి సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రతి మండలంలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయాలని ఆయన సూచించారు. పార్టీ అధిష్టానం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నాయకులు చురుకైన పాత్ర పోషించాలని కోరారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ, మండల స్థాయి పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యలపై పోరాటాలు, సోషల్ మీడియా వినియోగం, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపక ఖాళీల భర్తీకి ప్రకటన

**మల్యాల జూన్ 3 (జనంసాక్షి)**



తాటిపెల్లి గ్రామంలోని గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల (బాలికల) లో 2026-27 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న సంస్కృతం,హిందీ, ఇంగ్లీష్, గణితం, బయోలాజీ, బోటనీ,జూలాజీ,ఫిజిక్స్, కెమిస్ట్రీ అతిథి అధ్యాపక సిబ్బంది పోస్టుల భర్తీకి సంబంధించి అర్హులైన ఆసక్తి మరియు అనుభవం గల అభ్యర్థులకు డెమో లెక్చర్లు నిర్వహించనున్నట్టు అభ్యర్థులు తమ బయో-డేటాను క్రింద పేర్కొన్న ఫోన్ నెంబర్ 9866559701 ఇమెయిల్‌కు principal.tsrs.thatipally@gmail.com జూన్ 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ మానస తెలిపారు.



# సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ లో పలువురి చేరిక

**ఎల్లారెడ్డి జూన్ 3 ( జనంసాక్షి)**
టిఆర్ఎస్ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మండలం లో ని బిక్కనూర్ గ్రామానికి చెందిన ధనావత్ ప్రేమ్ సింగ్, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కేతావత్ సర్దార్ తో పాటు 20 మంది టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బాబు. జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు జైల్ సింగ్. జిల్లా ఎస్ సీ సెల్ అధ్యక్షుడు శ్రీకాంత్. గోవర్ధన్ రెడ్డి. మహేందర్. సాయిలు, మొగులయ్య పాల్గొనడం జరిగింది. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి గెలుపు కోరకు కృషి చేస్తామని తెలిపారు.

# ఘనంగా స్వర్గీయ కొమిరెడ్డి రాములు జయంతి వేడుకలు

**మెట్ పల్లి, జూన్ 3 (జనంసాక్షి)**



ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేసిన మాజీ ఎమ్మెల్యే, సుప్రీంకోర్టు న్యాయవాది స్వర్గీయ కొమిరెడ్డి రాములు జయంతి ఉత్సవాలను స్థానిక విదిత్ రెడ్డి గార్డెన్, వెల్లుల్ల రోడ్ లో ఘనంగా నిర్వహించారుప్రజల కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నత నాయకుడు స్వర్గీయ కొమిరెడ్డి రాములు ఆశయాలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ రైసోద్దీన్, పట్టణ మాజీ అధ్యక్షుడు కుతుబోద్దీన్ పాషా కౌన్సిలర్లు కాజా అజీమోద్దీన్, మహమ్మద్ ముఖీం తదితరులు పాల్గొన్నారు.

# రాజారం గ్రామంలో బడిబాట కార్యక్రమం

**మల్యాల జూన్ 3 (జనం సాక్షి)**
రాజారం గ్రామ సర్పంచ్ గుర్రం విజయ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో కే రాము పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతులను కూడా ప్రారంభిస్తున్నా మని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కనిపిస్తుందని, ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యార్థులకు అల్పాహారం కూడా అందజేస్తున్నామని, ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధుల సహకారంతో పాఠశాలలను అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. సెక్షన్ ఆఫీసర్ కే మహేష్, ఎంఈఓ జయ నరసింహారావు, ఉప సర్పంచ్ శ్రీనివాస్, హెచ్ఎం అశోక్ రావు, అధికారులు, ఎస్ హెచ్ జి సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు

○ తెలంగాణ ప్రజలు దయా గుణం ఉన్నవాళ్లు..

○జనసేన పోటీ చేసిన రెండో సారి అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ..

○రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**వెల్గటూర్ జగిత్యాల జిల్లా జూన్ 3 (జనం సాక్షి) :**
నోరు ఉందని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హితవు పలికారు. బుధవారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో రోడ్లు భవనాలు, పంచాయితీ రాజ్ శాఖ అధికారులతో పుష్కరాల పనులపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. తెలంగాణ మీ జాగీర అంటూ పవన్ చేసిన వ్యాఖ్యలను మంత్రి తీవ్రంగా ఖండించారు. నోరు ఉందని పవన్ కళ్యాణ్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే బాగుండదని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ సభకు అనుమతి పై ప్రభుత్వా నిబంధనల ప్రకారం సభ నిర్వహణకు అనుమతి ఇస్తారని మంత్రి తెలిపారు. పవన్ కళ్యాణ్ ను హీరోగా అందరూ అభిమానిస్తారని మంత్రి అన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రజలు అన్నదమ్ములు లాగా కలిసి ఉంటున్నారని మంత్రి అన్నారు. భారత దేశంలోనే తెలంగాణ ప్రజలకు ఉన్న మంచి మనసు ఎవరికీ ఉండదని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రజలు దయా గుణంతో ఉంటారని వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మరో మారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో పుష్కరాల పనులు ఆలస్యంగా ప్రారంభించడం వల్ల



భక్తులు ఇబ్బంది పడ్డారని మంత్రి అన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏడాది ముందుగానే పుష్కరాల పనులు ప్రారంభించి సకల సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు.

# అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నం



**చొప్పదండి ,జూన్ 3(జనం సాక్షి):**
చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ నిధులు తీసుకు వస్తున్నానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. చొప్పదండి మండలం కోనేరుపల్లె గ్రామం నుండి రామడుగు మండలం కొక్కెరకుంట వరకు 50 లక్షల సుడా నిధులతో నిర్మించే రోడ్డు నిర్మాణ పనులకు సూడా ఛైర్మెన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం పలు గ్రామాలకు సంబంధించిన కుల సంఘ భవనాలకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేసి కోనేరు పల్లె మరియు కాట్నపెల్లి గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాలకు హాజరు అయ్యి లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు. ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన రుక్మపూర్ నివాసి మ్యాకల కొమురయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి పదివేల రూపాయలు(10,000/-) రూపాయిలు ఆర్థిక సహాయం అందించారు. ఇట్టి కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కోనేరు పల్లె గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల రాజు, కాట్న పల్లే సర్పంచ్ గన్ను శ్రీనివాస్ రెడ్డి మండల నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, మున్సిపల్ పాలక వర్గం, మార్కెట్ కమిటీ పాలకవర్గం, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు తదితరులు హాజరు అయ్యారు.



## భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రశిక్షణ శిబిరం ప్రారంభం

### - హాజరైన ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి

**సుల్తానాబాద్,జూన్ 03(జనంసాక్షి) :**
మండలం లోని నర్సయ్యపల్లి గ్రామం విజయగార్డెన్ లో 2 రోజుల పాటు జరగనున్నాయి.ఈ కార్యక్రమంలో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ్ రెడ్డి అధ్యక్షతన బుధవారం ప్రారంభ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ,చిన్నమై ల్ అంజి రెడ్డి పాల్గొని కార్యకర్తలకు మార్గానిర్దేశం చేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ నేడు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న భారతీయ జనతా పార్టీ కి వెన్నుముక అని నేడు కార్యకర్తలు క్రమశిక్షణ నిబద్దతతో పని చేస్తున్నారని దాని ఫలితమే నేడు దేశంలో చాలా రాష్టాలలో విజయాలని బారత్ ని విశ్వాగురువుగా చేయడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ పనిచేస్తుందని అన్నారు.రాబోవు కాలంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ఈ శిబిరం ద్వారా ప్రతి కార్యకర్త శిక్షణ తీసుకోని పార్టీ ఎదుగుదలకు ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.రెండు రోజుల పాటు జరిగే ఈ శిబిరం లో వివిధ అంశాలపై కార్యకర్తలకు శిక్షణ ఇవ్వనున్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఇంచార్జ్ నాగపూరి రాజమౌళి గౌడ్,ప్రశిక్షణ జిల్లా ఇంచార్జి రాష్ట్ర కార్యదర్శి పరినీత, మాజీ ఎంపీ వెంకటేష్ నేత, జిల్లా ప్రశిక్షణ జిల్లా కన్వినర్ గొట్టే ముక్కుల సురేష్ రెడ్డి,గోమాస శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి,నారాయణ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్,ప్రశిక్షణ జిల్లా వర్గ ప్రభారీ అమరాగాని ప్రదీప్ జిల్లా సంబంధించిన అన్ని మాడలాల ఆపేక్షితులు హాజరైనారు.

## గ్రామసభలు, వార్డు సభల ద్వారా ప్రభుత్వ సందేశం ప్రతి ఇంటికి చేరాలి: కలెక్టర్ కోయ శ్రీహర్ష

సిద్ధం చేసుకోవాలని, కాలువల పూడికతీత, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు.ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం పెంచాలని, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామసభల్లో పాల్గొని వడదెబ్బ నివారణ, వర్షాకాల వ్యాధుల నివారణ, తాగునీటి భద్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అత్యుత్తమ స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.నీటిపారుదల శాఖ అధికారులు జిల్లాలోని చెరువుల కట్టల బలాన్ని పరిశీలించి, మరమ్మతులు అవసరమైన ప్రాంతాల్లో వెంటనే పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నరేందర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఆర్డీవోలు గంగయ్య, సురేష్, ఏసీపి గోదావరిఖని రమేష్, జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ గావ్ సురక్షిత జలవాయు ప్రచార ప్రత్యేక కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలి:కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,జూన్ 03(జనంసాక్షి) :**
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2026 సందర్భంగా స్వచ్ఛ గావ్,సురక్షిత జలవాయు కార్యక్రమాలను పెద్దపల్లి జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ గావ్,సురక్షిత జలవాయు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జూన్ 5వ తేదీ వరకు నిర్వహించాల్సిన ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛత, సుస్థిర జీవనశైలిని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న కార్యక్రమాల జిల్లా కలెక్టర్ వివరించారు.

## బొమ్మనపల్లిలో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

### మృతుడి భార్య కూతురుపై అనుమానాలు..

### పూర్తి విచారణ జరపాలంటూ తల్లి కొమురవ్వ పోలీస్ లకు ఫిర్యాదు



**చిగురుమామిడి జూన్ 03(జనంసాక్షి):**
మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన అల్లెపు రాజయ్య(48) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో బుధవారం మృతి చెందినట్లు చిగురుమామిడి ఎస్సై పృధ్వీధర్ గౌడ్ తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బొమ్మనపల్లి గ్రామానికి చెందిన అల్లెపు రాజయ్యకు తన భార్య పోచవ్వకు,కూతురు రేణుకకు భూమి రిజిస్ట్రేషన్ విషయంలో నిత్యం గొడవలు జరుగుతున్నాయని,ఈ నేపథ్యంలో తన కుమారుడుని భార్య,కూతురు కలిసి చంపి ఉంటారని పూర్తి విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని మృతుడి తల్లి కొమురవ్వ చిగురుమామిడి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై వివరించారు.తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## భూపతిపూర్‌లో షీ టీమ్ అవగాహన సదస్సు

### - మహిళల భద్రత, సైబర్ మోసాలు, బాలల రక్షణపై అవగాహన

### - వేధింపులు,అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఫిర్యాదు చేయాలని సూచన



**సుల్తానాబాద్, జూన్ 03(జనంసాక్షి) :**
రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు పెద్దపల్లి షీ టీమ్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలో 100 రోజుల ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ సిబ్బంది మాట్లాడుతూ, మహిళల భద్రత, బాలల రక్షణ,సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసాలు,మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై మహిళలకు అవగాహన కల్పించారు.మహిళల భద్రత కోసం బస్టాండ్లు,ప్రధాన కూడళ్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలు, విద్యాసంస్థల పరిసరాల్లో షీ టీమ్ నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తోందని తెలిపారు.ఎవరైనా మహిళలు లేదా విద్యార్థినులు వేధింపులకు గురైతే భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యను తెలియజేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం అనేక మంది అత్యాశకు లోనై సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసా లు, లోన్ యాప్‌ల బారిన పడుతున్నారని పేర్కొంటూ,అలాంటి మోసా లకు దూరంగా ఉండాలని సూచించారు.ఒకవేళ ఆన్‌లైన్ మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు సమాచారం అందించాలని కోరారు.మహిళలు ఏదైనా ప్రమాదం, బెదిరింపులు లేదా అత్యవసర పరిస్థితులను ఎదుర్కొంటే వెంటనే 100 లేదా 112 నంబర్లకు డయల్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఆసియా బేగం,ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మి,షీ టీమ్ సభ్యులు సురేష్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



## గాజులపల్లిలో మద్యపాన నిషేధం పై గ్రామపంచాయతీ తీర్మానం

### ఎక్సైజ్ సిఐకి తీర్మాణ పత్రం అందజేత

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా మంథని మండలం గాజులపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కరేనీగుల. సుధాకర్, ఉప సర్పంచ్ కోడి సురేష్ ఆధ్వర్యంలో గాజులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రజల కోరిక మేరకు ఎలాంటి మద్యపాన అమ్మకాలు జరగకుండా చూడాలని కోరడంతో ప్రజలతో కలిసి వారు మద్యపాన నిషేధంపై తీర్మానం చేశారు. గాజులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఎవరు మద్యపానం విక్రయాలు చేయకూడదని వారు సూచించారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలో మద్యపాన నిషేధంపై చేసుకున్న తీర్మాన పత్రాన్ని మంథని ఎక్సైజ్ రాకేష్ కు సర్పంచ్ సుధాకర్, ఉప సర్పంచ్ సురేషులు అందజేశారు. గాజులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఎలాంటి మద్యపానం అమ్మకాలు జరగకుండా చూడాలని సిఐ రాకేష్ ను వారు కోరారు.



## ఉపాధి హామీ ద్వారా మంజురైన రోడ్డు నిర్మాణ పనులు

**ఎల్లారెడ్డిపేట, జూన్ 03, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని బుగ్గరాజేశ్వర తండా గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన 4.10 లక్షల రూపాయాల నిధులతో రోడ్డు పనులు ప్రారంభించారు. వ్యవసాయ పొలాలకు ఉపాధి హామీ కూలీలతో ట్రాక్టర్ల ద్వారా మట్టి రోడ్ల పనులు ప్రారంభించారు. రోడ్ల పనులను సర్పంచ్ అజ్మీర తిరుపతినాయక్ పరిశీలించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుచున్న రోడ్డు పని వ్యవసాయదారులకు వర్షాకాలములో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇసి రాజు, టిఎ నాగరాజు, ఎఫ్ఎ గణేష్, వార్డు సభ్యులు రమేష్, పంచాయతీ కార్యదర్శి సంపత్, మేట్ దేవేందర్, డి రమేష్, మోహన్‌లు పాల్గొన్నారు.

## గొల్లపల్లి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట



**ఎల్లారెడ్డిపేట, జూన్ 03, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాచర్ల గొల్లపల్లి సర్ఫంచ్ కొండ రమేష్ గౌడ్ పాల్గొని అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ బడిలో తమ పిల్లలను చేర్పించాలని ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ప్రభుత్వ పాఠశాలలో చదివితే ఆర్థికంగా కూడా నష్టం జరుగదని రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారికే మంచి గుర్తిపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్, ప్రైమరి స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# పట్టాల ముసుగులో చెరువు శిఖం భూములను కబ్జా చేస్తున్నారని మత్స్యకారుల ఆందోళన

- ఏక్ ఫసల్ భూములను దో ఫసల్ కోసం మట్టి మొరం పోసి చదును...
- ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని మత్స్యకారుల డిమాండ్...
- చెరువు స్థలాన్ని మింగేస్తున్నారంటూ ఆయకట్టు రైతుల ఆవేదన...





**చిగురుమామిడి జూన్03(జనంసాక్షి):** మండలంలోని ఇందుర్తి ఊర చెరువులో పలువురు రైతులు పట్టాల ముసుగులో చెరువు శిఖం భూముల్లో మట్టి,మొరం పోసి చదును చేసుకుంటూ కబ్జాలకు పాల్పడుతున్నారని ఇందుర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు,పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు,రైతులు కబ్జాకు గురవుతున్న చెరువును ఇరిగేషన్ ఏఈ లక్ పత్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగామత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు గట్టు శ్రీనివాస్,కూన ముత్తయ్యలు ఏఈతో మాట్లాడుతూ పక్కనే ఉన్న రైతు చింతపూల చంద్రయ్య వారి కుటుంబ సభ్యులు తమ పట్టా భూముల హద్దులను చెరువులోకి జరిపి,రెండు పంటలకు వచ్చేలా కబ్జాలకు పాల్పడుతున్నారని రైతులు మండిపడుతున్నారు.చెరువుల్లో నీరు పూర్తిస్థాయిలో నిండినప్పుడు మునిగిపోయి,నీరు తగ్గిన తర్వాత యాసంగి (రబీ)లో ఒక పంట వేసుకోవడానికి రెవెన్యూ శాఖ గతంలో 'ఏక్ ఫసల్' (ఏక్ సాల్) పట్టాలను ఇచ్చిందన్నారు.వీటిని సాగు చేసుకోవడానికి మాత్రమే హక్కు ఉంటుంది,కానీ శాశ్వత నిర్మాణాలు చేపట్టడానికి లేదా భూమిని పూడ్చేయడం చట్ట విరుద్ధమని వారు తెలిపారు.దాదాపు 30ఎకరాల్లో ఉన్న చెరువు శిఖాన్ని మట్టి మొరం పోసి చదివి చేసుకుంటూ చెరువు స్థలాన్ని మింగేస్తున్నారని,దీంతో వందలాది ఎకరాలకు నీరు అందించే చెరువు పూర్తిగా కబ్జాకు గురవుతుందన్నారు. ప్రభుత్వానికి పన్ను కడుతూ,చేపల పెంపకంపై ఆధారపడ్డ వందలాదిమంది మత్స్యకారులు రోజురోజుకు ఉపాధి లేక వీధిన పడే పరిస్థితులు ఉన్నాయని అధికారులు తమకు న్యాయం చేయాలని కోరారు.భూరికార్డుల ప్రక్షాళన సమయంలో కొందరు అక్రమార్కులు రెవెన్యూ అధికారుల సహకారంతో శిఖం భూములను శాశ్వత పట్టాలుగా మార్చుకుని ధరణిలో కూడా ఎక్కించుకున్నట్లు రైతులు,మత్స్యకారులు ఆరోపిస్తున్నారు.ఇరిగేషన్,రెవెన్యూ అధికారులు సంయుక్తంగా చెరువులకు ఫుల్ ట్యాంక్ లెవల్ హద్దులను నిర్ణయించి ఖనీలను వేయాలని రైతులు,మత్స్యకారులు తాహాశీల్దార్ ను ఇరిగేషన్ అధికారులను కోరుతున్నారు. చెరువుకు ఉన్న తూమును సైతం పూడ్చి వేశారని,సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో ఇందుర్తి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు గట్టు శ్రీనివాస్,సంఘం కార్యదర్శి కూన ముత్తయ్య,డైరెక్టర్లు కూన సంపత్,కూన బాలయ్య,సంఘం సభ్యులు అన్నవేని మల్లయ్య,బరిగెల రాజయ్య,కూన కృష్ణంరాజు,కన్నం, శ్రీనివాస్,బరిగెల కొమురయ్య,గూళ్ళ రాజు,నీర్ల శ్రీనివాస్,కూన లక్ష్మణ్, అన్నవేని అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ మేయర్ కోలగాని శ్రీనివాస్‌కు ఉత్తరాఖండ్ సీఎం అభినందనలు

### సీఎం పుష్కర్ సింగ్ ధామి ని సన్మానించిన మేయర్ కోలగాని

**కరీంనగర్ బ్యూరో, జూన్ 03 (జనంసాక్షి) :** ఉత్తరాఖండ్ రాష్ట్రం ఋషికేశ్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రోజున జరిగినఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్ల 117వ సమావేశాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ను ఈ సందర్భంగా అభినందించి , శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ప్రప్రదంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఇటీవల బిజెపి ఘన విజయం సాధించిన నేపథ్యంలో, మేయర్ గా అతి పిన్న వయసు కలిగిన కోలగని శ్రీనివాస్ నియామకం కావడం పట్ల సీఎం పుష్కర్ సింగ్ ధామి సంతోషం వ్యక్తం చేశారు. మేయర్ కోలగాని శ్రీనివాస్ ఈ సందర్భంగా ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామికి కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. అలాగే సమావేశాలకు అతిథులుగా హాజరైన ఉత్తరాఖండ్ రాష్ట్ర మంత్రులు సుబోధ్ ఉన్నియాల్, ప్రేమ్ చంద్ర అగర్వాల్ , మదన్ కౌశిక్ ,లోకసభ సభ్యులు (హరిద్వార్) త్రివేంద్ర సింగ్ రావత్,రాజ్యసభ సభ్యులు మహేంద్ర భట్, డా. ప్రేమ్ చంద్ర అగర్వాల్ (ఎమ్మెల్యే, ఋషికేశ్ నియోజకవర్గం)లను మేయర్ కోలగని శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు.




## సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'బడిబాట' కార్యక్రమం

### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య.. కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్..

**కరీంనగర్ అర్బన్, జూన్ 03 (జనంసాక్షి) :** ప్రభుత్వ ఆదేశాల మేరకు 'బడిబాట' కార్యక్రమం లో భాగంగా సుభాష్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 26వ డివిజన్ కార్పొరేటర్, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ... "ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతోందని, అత్యంత అర్హత కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నారని, ప్రభుత్వ పాఠశాలల పట్ల ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత స్టూడెంట్ కిట్లు, ఉచిత యూనిఫామ్‌లు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఉచిత టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్ అందజేస్తున్నామని, తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో 'బడిబాట' ప్రతిజ్ఞ చేయించారు. ఈ బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల నమోదును పెంచడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్‌లో భాగంగా ఈ ఏడాది చివరి నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 100 కొత్త పబ్లిక్ స్కూళ్లు ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో 25వ డివిజన్ కార్పొరేటర్ గంట శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు రవీందర్, ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ కృష్ణమాచారి, డివిజన్‌లోని ఆర్పీలు, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సంఘం నాయకులు, తల్లిదండ్రులు, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించిన బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి



**ఎడపల్లి, జూన్ 3 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి కళ్యాణ లక్ష్మి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను బుధవారం బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద కుటుంబాలలో వెలుగును నింపడంతో పాటు వారికి చేయూతను అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద కుటుంబాలకు చెందిన వివాహితకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేయడంతో పాటు మహిళలకు పెద్దపీట వేసి కోట్లాది రూపాయలతో వారి సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఎంతో సుదూర ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని ఆయనకు ప్రజలు తమ పూర్తి సహకారాన్ని అందించాలని బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కోరారు. ఈ మేరకు మండలంలోని 53 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హాందాన్, ఎడపల్లి మండల తహసీల్దార్ దత్తాద్రి, మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్, ఉప సర్పంచ్ మచ్కూర్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్ల రామ్మోహన్, తానాకలాన్ సర్పంచ్ గెంటే అలేఖ్య శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయుడు, సంజయ్, కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, చేపూరు శ్రీనివాస్ గౌడ్, అమానుల్లా షరీఫ్, ఎజాజ్, తాహెర్, కిషోర్, ఫరాన్, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఈరంటి లింగం, జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ కరటూరి సత్యనారాయణ, ఆత్మ చైర్మన్ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజల మనసు గెలిచిన గొప్ప నేత హరీశ్ రావు

### హుజురాబాద్ లో ఘనంగా హరీశ్ రావు జన్మదిన వేడుకలు




**హుజురాబాద్, జూన్ 3 (జనంసాక్షి ) :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు జన్మదిన వేడుకలను బుధవారం హుజురాబాద్ లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వర్ధినేని రవీందర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద జన్మదిన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ వర్ధినేని రవీందర్ రావు మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమంలో పార్టీ అధినేత కేసిఆర్ అడుగుజాడల్లో నడుస్తూ ఉద్యమ జ్వాలను గ్రామ గ్రామానికీ చేర్చిన నాయకుడు హరీశ్ రావు అని అన్నారు. ఉద్యమ దశలోనూ, రాష్ట్రసాధన అనంతరం పాలనా దశలోనూ ప్రజల మధ్యే ఉంటూ తెలంగాణ అభివృద్ధికి విశేష సేవలందించిన నేతగా ఆయన గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రజల మనసు గెలిచిన నేత హరీశ్ రావు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు బండ శ్రీనివాస్, కమలాకర్ శ్రీదేవి, తాళ్లపల్లి శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, మనీషా ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.